బక్రీద్‌కు భారీ పోలీస్ బందోబస్త్

ఏర్పాట్లను పర్యవేక్షించిన సీపీ సీవీ ఆనంద్

సిటీబ్యూరో, జూన్ 6(నమస్తే తెలంగాణ): బక్రీద్ పండుగ సందర్భంగా హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేశారు. శుక్రవారం సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ బక్రీద్ బందోబస్తును పర్యవేక్షించారు. చెక్‌పోస్టుల వద్ద ఎటువంటి ఏర్పాట్లు చేశారో అధికారులను అడిగి తెలుసుకున్నారు. జియాగూడ గోశాల, ఎంజెబ్రిడ్జ్ చెక్ పోస్ట్, హసన్ నగర్ చెక్‌పోస్ట్, బండ్లగూడ చెక్ పోస్టులను ఆకస్మిక తనిఖీలు చేశారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందితో మాట్లాడిన కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిస్థితులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. బక్రీద్ పండుగను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేలా చూడాలని ప్రజలను కోరిన సీపీ ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశాలిచ్చారు.

– నగరంలో శనివారం ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని సిటీ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్ తెలిపారు. మీరాలం ట్యాంక్ ఈద్గా దగ్గర ఉదయం 7గంటల నుంచి 11:30 గంటల వరకు ఈ ఆంక్షలు అమలులో ఉంటాయన్నారు. పురానాపూల్, కామటిపుర, కిషన్‌బాగ్ నుంచి మీరాలం ఈద్గా వైపు వచ్చే ప్రార్థన చేసుకోవడానికి వచ్చే వాహదారులను బహదూర్‌పుర క్రాస్ రోడ్స్ మీదుగా అనుమతించిన జనరల్ వాహనదారులను మన్మోహన్‌సింగ్ ఫ్లైఓవర్ వైపు మళ్లిస్తామని తెలిపారు. శివరాంపల్లి, దానమ్మ గుడిసెల మీదుగా ప్రార్థనల కోసం వచ్చే వారిని దానమ్మహట్స్ క్రాస్‌రోడ్స్ మీదుగా శాస్తిపురం, ఎన్ఎస్‌కుంట వైపు మళ్లిస్తారు. కాలాపత్తర్ నుంచి ఈద్గావైపుకు వచ్చే వారిని కాలాపత్తర్ ఎల్ అండ్ ఓ పీఎస్ మీదుగా పంపుతారని,మోచి కాలనీ, బహదూర్‌పుర, శంషీర్‌గంజ్, నవాబ్‌సాహెబ్ కుంట మీదుగా మళ్లిస్తారని తెలిపారు. పురానాపూల్ నుంచి బహదూర్‌పుర వైపు వెళ్లే వాహనాలను జియాగూడ, సిటీకాలేజ్ మీదుగా మళ్లిస్తామని, శంషాబాద్, రాజేంద్రనగర్, మైలార్‌దేవ్‌పల్లి నుంచి బహదూర్‌పుర వైపు వచ్చే హెవీ వాహనాలను మన్మోహన్‌సింగ్ ఫ్లైఓవర్ మీదుగా మళ్లిస్తామని జోయల్‌డేవిస్ తెలిపారు.

రేపు చేప ప్రసాదం పంపిణీ.. నేడు, రేపు ట్రాఫిక్ ఆంక్షలు

సిటీబ్యూరో, జూన్ 6(నమస్తే తెలంగాణ):ఈనెల 8వ తేదీన చేప ప్రసాదం పంపిణీ సందర్భంగా నగర పోలీసు కమిషనరేట్ ట్రాఫిక్ పోలీసులు పలు ప్రాంతాల్లో ఒక రోజు పాటు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు తెలిపారు. శనివారం సాయంత్రం నుంచి ఆదివారం సాయంత్రం వరకు ఒకరోజు పాటు ఆ ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని వారు పేర్కొన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌కు వచ్చే దారుల్లో ప్రధానంగా ఎంజే మార్కెట్ మీదుగా ఎస్ఏ బజార్ మసీదు నుంచి, పుత్లిబౌలి నుంచి, యూసుఫియాన్ కంపెనీ నుంచి గాంధీభవన్ వైపు, అలస్కాజంక్షన్ నుంచి మాలకుంట వైపు వెళ్లే వాహనాలను దారి మళ్లిస్తామని పోలీసులు పేర్కొన్నారు. వాహనదారులు గమనించి తమ ప్రయాణాలు సరిగా ప్లాన్ చేసుకోవాలని వారు సూచించారు.

వాస్కోడిగామ రైల్లో ఆబ్కారీ దాడులు

సిటీబ్యూరో, జూన్ 6(నమస్తే తెలంగాణ): గోవా నుంచి సికింద్రాబాద్ వస్తున్న వాస్కోడీగామ రైలులో ఆబ్కారీ ఎస్టీఎఫ్ అధికారులు దాడులు జరిపారు. ఈ దాడుల్లో 1.5లక్షల విలువజేసే 48నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే... గోవా నుంచి పెద్దఎత్తున నగరానికి నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం సరఫరా జరుగుతున్నట్లు సమాచారం అందుకున్న ఎస్టీఎఫ్, డీటీఎఫ్ బృందాలు శుక్రవారం గోవా నుంచి సికింద్రాబాద్ వస్తున్న వాస్కోడీగామ రైలును షాద్‌నగర్ నుంచి కాచిగూడ వరకు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో రూ.1.5లక్షల విలువజేసే 48 మద్యం బాటిళ్లు లభించినట్లు అధికారులు వెల్లడించారు.

48 నాన్‌ట్యూటీ పెయిడ్ మద్యం బాటిళ్లను సీజ్ చేసిన పోలీసులు

ఆబ్కారీ ఈడీ షానవాజ్ ఖాసీం ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ దాడుల్లో ఎస్టీఎఫ్ సీఐలు భిక్షమ్మ రెడ్డి, వెంకటేశ్వర్లు, నాగరాజులతోపాటు సికింద్రాబాద్ డీటీఎఫ్ సీఐతోపాటు మొత్తం 35 మంది సిబ్బంది పాల్గొన్నారు.

హత్య చేసి.. బ్యాగ్‌లో పెట్టిన ప్రియుడు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బాలానగర్ జోన్ డీసీపీ కె.సురేశ్‌కుమార్

జీడిమెట్ల, జూన్ 6: బాచుపల్లి మియాపూర్ రహదారిలోని నిర్మానుష్య ప్రదేశంలో ఓ ట్రావెల్ బ్యాగ్‌లో మహిళ మృత దేహం కలకలం రేపిన ఘటనలో నిందితుడిని బాచుపల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. శుక్రవారం షాపూర్ నగర్లోని బాలానగర్ జోన్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాలానగర్ జోన్ డీసీపీ కె.సురేశ్ కుమార్ వివరాలను వెల్లడించారు. నేపాల్ దేశానికి చెందిన విజయ్ తోపా(26) రెండు నెలల కిందట నేపాల్ నుంచి ఇద్దరు పిల్లల తల్లి తారాబెహరా(33)తో అక్రమ సంబంధం పెట్టుకుని హైదరాబాద్‌కు తీసుకొచ్చాడు. అతడు బౌరంపేట్‌లోని ఓ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. తారా బెహరా 2 నెలల గర్భవతి కావడంతో విజయ్ తోపాతో గొడవ జరిగింది. ప్రెగ్నెంట్ విషయంలో ఇద్దరికి గొడవ జరుగుతున్న నేపథ్యంలో తారా బెహరా మెడకు విజయ్ తోపా చున్నీ చుట్టి మే 23వ తేదీన హత్య చేశాడు. అనంతరం ఆ మృతదేహాన్ని ట్రావెల్ బ్యాగ్‌లో బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధి రెడ్డి ల్యాబ్స్ పక్కన పడేసి వెళ్లాడు. దీంతో ట్రావెల్ బ్యాగ్‌ను గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ట్రావెల్ బ్యాగ్‌ను తెరిచి చూడగా.. అందులో ఓ మహిళ మృతదేహం బయటపడింది. దీంతో పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని పట్టుకుని విచారించగా.. చేసిన నేరాన్ని ఒప్పుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితుడు విజయ్ తోపాని రిమాండ్‌కు తరలించారు. మహిళ హత్య కేసును 24 గంటలలో ఛేదించిన బాలానగర్ ఎస్ఓటీ, బాచుపల్లి పోలీసులను డీసీపీ అభినందించారు. కార్యక్రమంలో ఏసీపీ రవికిరణ్ రెడ్డి, బాలానగర్ ఎస్ఓటీ సీఐ శివకుమార్, బాచుపల్లి సీఐ ఉపేందర్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మృతురాలు తారాబెహరా(ఫైల్)

వ్యాపారికి రూ.5.5లక్షలు టోకరా

సిటీబ్యూరో, జూన్ 6(నమస్తే తెలంగాణ): ఫేస్‌బుక్(ఎఫ్‌బీ)లో ఎలక్ట్రిక్ బైక్ ఫ్రాంఛైజ్ యాడ్ చూసి స్పందించిన ఓ వ్యాపారికి సైబర్ నేరగాళ్లు రూ.5.5లక్షలు టోకరా వేశారు. చింతల్‌కుంటకు చెందిన బాధితుడికి ఫేస్‌బుక్ బ్రౌజ్ చేస్తుండగా..అథేర్ ఎనర్జీ లిమిటెడ్ ఫ్రాంఛైజ్‌కి సంబంధించిన ఓ ప్రకటన చూసి గతనెల 14వ తేదీన దరఖాస్తు చేశాడు. 4 రోజుల తరువాత మీ దరఖాస్తు ఆమోదం పొందిందని, వెంటనే రూ.1.55 లక్షలు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని సైబర్‌నేరగాళ్లు చెప్పారు. ఇప్పుడు చెల్లించే మొత్తం ఈ అగ్రిమెంట్ పూర్తయిన తరువాత తిరిగి మీ ఖాతాలో డిపాజిట్ అవుతాయని చెప్పడంతో బాధితుడు ఆ డబ్బును డిపాజిట్ చేశాడు. ఆ తరువాత లైసెన్స్ ఫీజు, ఎన్ఓసీ అంటూ దఫదఫాలుగా రూ. 3.5లక్షలు బాధితుడి వద్ద నుంచి కాజేశారు. ఇంకా రూ.3.8లక్షలు పంపించాలని, అప్పుడే ఎన్ఓసీ వస్తుందని, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ నుంచి అనుమతి వచ్చిన తరువాత సైట్ విజిట్ చేయాల్సి ఉంటుందంటూ మాటలు చెప్పాడు. అయితే అప్పటికే ఎన్ఓసీ కింద డబ్బులు చెల్లించినా బాధితుడిని మరోసారి అడగడం, గతంలో చెల్లించిన డబ్బులకు ఇచ్చిన రసీదు తేదీలపై తప్పుడు రాయడంతో అనుమానం వచ్చిన బాధితుడు రాచకొండ సైబర్‌క్రైమ్ ఠాణాలో ఫిర్యాదు చేయడంతో కేసు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

ప్రేమ..పెండ్లి పేరుతో వసూలు

- నయ వంచకుడి చేతుల్లో బలైన అబలలు
- ఎస్ఐ ట్రైనింగ్‌లో ఉన్నానని.. ప్రియురాలి నుంచి రూ.16 లక్షలు వసూలు చేసిన ప్రియుడు
- సంపన్న కుటుంబాల్లోని యువతులే అతడి టార్గెట్
- శివ ఫోన్ కాంటాక్ట్స్‌లో అమ్మాయిల ఫోన్ నంబర్లు చూసి నివ్వెరపోయిన యువతి
- పోలీసులకు ఫిర్యాదు

వెంగళరావునగర్, జూన్ 6: కాబోయే పెండ్లి కుమారుడిపై కోటి ఆశలు పెట్టుకుంటారు యువతులు. సంపన్న కుటుంబాల్లోని అందమైన యువతులకు ప్రేమ పేరుతో గాలం వేస్తాడతను. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో తాను ఎస్ఐ ట్రైనింగ్‌లో ఉన్నానని నమ్మిస్తాడు. యువతులతో తన కామ కోరికల్ని తీర్చుకుంటాడు. ఎస్ఐ పోస్టింగ్ వచ్చేటప్పుడు డబ్బు కట్టాల్సి ఉందని చెప్పి యువతుల కుటుంబాల నుంచి రూ.లక్షల్లో వసూలు చేశాడు ఆ వంచకుడు. ప్రియుడి ఫోన్ చూడగా.. అతని కాంటాక్ట్స్ లిస్ట్‌లోని చాలా మంది అమ్మాయిల్ని ఇలా మోసం చేశాడని తెలుసుకుని నివ్వెరపోయిందా యువతి. ప్రియుడి చేతుల్లో మోసపోయిన ఆ యువతి ఎస్ఆర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసుల కథనం ప్రకారం..ఎస్ఆర్‌నగర్‌కు చెందిన ఓ యువతి(35)కి ఐదేళ్ల కిందట మహబూబ్‌నగర్‌కు చెందిన శివ పరిచయమయ్యాడు. పోలీసు పరీక్షలు రాశానని.. ట్రైనీ ఎస్ఐగా శిక్షణ పొందుతున్నానని ఆ యువతిని నమ్మించాడు. ప్రేమిస్తున్నానని..ట్రైనింగ్ పూర్తి చేసుకుని వచ్చి పెండ్లి చేసుకుంటానని యువతికి ఆశలు రేపాడు. మాయమాటలతో ఆమెను లోబర్చుకున్నాడు. పెండ్లి చేసుకుంటానని యువతి ఇంటికొచ్చి కుటుంబ సభ్యులకు మాటిచ్చాడు. ఎస్ఐ ట్రైనింగ్ అయ్యాక రూ.30లక్షలు కట్నం తేవాలని మా అమ్మ సంబంధాలు చూస్తుందని అబద్దాలు చెప్పాడు. ప్రేమించిన మీ అమ్మాయినే పెండ్లి చేసుకుంటా.. కట్నం రూ.15 లక్షలు ఇస్తే చాలని చెప్పాడు. ఎస్ఐ పోస్టింగ్ కోసం లంచం రూ.10 లక్షలు అవసరమని వసూలు చేశాడు. కొన్నాళ్లకు మరో రూ.6లక్షలు పోస్టింగ్‌కు లంచం ఇవ్వాల్సి ఉందని చెప్పి.. మొత్తం రూ.16లక్షలు వసూలు చేశాడు. ఉద్యోగం ఎక్కడ రాకుండా పోతుందోనన్న భయంతో యువతి బంగారు చైన్, మూడు జతల చెవిదిద్దులు, సోదరి వజ్రపు ఉంగరాన్ని సైతం ప్రియుడికి ముట్టజెప్పింది. శ్రావణ మాసంలో ముహూర్తాలు పెట్టుకుందామని ప్రియురాలు కోరగా.. ఎస్ఐ ట్రైనింగ్ కంప్లీట్ చేసుకున్నాక పెండ్లి చేసుకుంటానని వాయిదాలు వేస్తూ వచ్చాడు. పెళ్లెప్పుడు చేసుకుంటావని యువతి కుటుంబ సభ్యులు అతడ్ని నిలదీయడంతో బైక్‌పై ప్రియురాలిని కూర్చోబెట్టుకుని రూమ్‌కు తీసుకెళ్లాడు. శారీరకంగా ప్రియురాలిని కలిశాడు. ఆకలిగా ఉందని యువతి చెప్పడంతో బిర్యాని తెస్తానని ఫోన్ మర్చిపోయి బయటకు వెళ్లాడు. ఆ సందర్భంలో ప్రియుడి ఫోన్ కాంటాక్ట్స్ చూడగా..యువతుల నంబర్లతో ఫోన్ నిండిపోయి ఉన్నది. వివాహం చేసుకుంటానని మోసం చేసి డబ్బు తీసుకున్నాడని శివ మాజీ ప్రియురాలు బాధిత యువతికి చెప్పింది. శివకు పెళ్లైనప్పటికీ కాలేదని అబద్దాలు చెబుతూ అమ్మాయిల జీవితాలతో చెలగాటమాడ్తున్నాడని తెలుకున్నది. తాను మోసపోయానని గ్రహించిన ఆ యువతి ఎస్ఆర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

జూబ్లీహిల్స్, కొల్లూరులో శివపై కేసులు

గతంలో శివపై జూబ్లీహిల్స్,కల్లూరు పోలీస్‌స్టేషన్‌లలో కేసులు నమోదయ్యాయని బాధితురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. పెండ్లి చేసుకుంటానని చెప్పే వంచకుల చేతుల్లో జీవితాలు నాశనం చేసుకోవొద్దని యువతులకు పోలీసులు సూచించారు. బాధిత యువతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఆర్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నకిలీ పత్రాల తయారీ కేసులో 16మంది అరెస్టు

పరారీలో మరో ఇద్దరు

సిటీబ్యూరో, జూన్ 6(నమస్తే తెలంగాణ): నకిలీ డాక్యుమెంట్లను తయారు చేస్తున్న ముఠాలో ఇప్పటి వరకు 16మందిని అరెస్ట్ చేయగా, మరో ఇద్దరు మున్సిపల్ ఉద్యోగులు పరారీలో ఉన్నారు. గత నెల 15వ తేదీన ఎల్బీనగర్ ఎస్ఓటీ, సరూర్‌నగర్ పోలీసులు సంయుక్తంగా ఈ నకిలీ సర్టిఫికెట్ల తయారీ ముఠాను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో 280 నకిలీ సేల్ డీడ్స్‌ను తయారు చేయడం సంచలనం రేకెత్తించింది. ఈ కేసులో మొదట ఆరుగురు ప్రధాన సూత్రధారులను అరెస్ట్ చేసిన పోలీసులు, తరువాత దఫ దఫాలుగా నిందితులను అరెస్టు చేశారు. ఈ కేసులో మొత్తం 18 మంది నిందితులు ఉండగా.. ఇప్పటి వరకు 16మందిని అరెస్ట్ చేయగా ఇద్దరు మున్సిపల్ సిబ్బంది పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పాత తేదీలతో ఉన్న డాక్యుమెంట్లు ఉపయోగించి నకిలీ సేల్‌డీడ్స్, ఇతరత్రా డాక్యుమెంట్లతో పాటు నకిలీ బర్త్ సర్టిఫికెట్లు కూడా ఈ ముఠా తయారు చేసింది. 570 నకిలీ డాక్యుమెంట్లను పోలీసులు గుర్తించగా.. అందులో 280 నకిలీ సేల్‌డీడ్స్ ఉన్నట్లు గుర్తించారు. అయితే ఈ నకిలీ సేల్‌డీడ్స్ ఎక్కడ ఉపయోగించారనే విషయంపై ఆరా తీస్తున్నారు. ఐదు మందికి నకిలీ సేల్‌డీడ్స్‌తో సంబంధముండటంతో వారిని అరెస్ట్ చేశారు. ఆ విచారణలో ఎక్కువగా అగ్రిమెంట్ల కోసం ఉపయోగించడంతోపాటు పాత తేదీల నాటి బాండు పేపర్లపై నోటరీలు తయారు చేసినట్లు నిందితులు వెల్లడించారని పోలీసులు తెలిపారు. ఎక్కువగా ఓల్డ్ తేదీలలో ఉన్న బాండు పేపర్లను రెంటల్ అగ్రిమెంట్స్‌కు వాడటంతో పాటు ఆయా డాక్యుమెంట్లు ఇప్పుడు ఎక్కడ ఉన్నాయనే విషయంలో స్పష్టత రావడం లేదు. దీంతో ఈ కేసులో పోలీసులు మూలాల వరకు వెళ్తారా? మరో ఇద్దరిని అరెస్ట్ చేసి ఈ కేసును ఇంతటితో ముగించేస్తారా?అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. నార్సింగి, బండ్లగూడ జాగీర్, కామారెడ్డి మున్సిపాలిటీలలో పనిచేసే ఉద్యోగుల నుంచి ఎక్కువ బర్త్ సర్టిఫికెట్లు జారీ అయినట్లు పోలీసులు గుర్తించారు. అయితే ఆయా సర్టిఫికెట్లు ఎవరికి అందాయి? ఎవరెవరికి ఇచ్చారు? అనే విషయాలపై కూడా స్పష్టత లేదు. పరారీలో ఉన్న కీలకమైన ఇద్దరు నిందితులు పోలీసులకు చిక్కితేనే ఈ విషయంపై స్పష్టత వచ్చే అవకాశాలున్నాయని పోలీసులు పేర్కొంటున్నారు.

చంపారా?..చనిపోయాడా?

- మరోసారి తెరపైకి ఆటోడ్రైవర్ ఇర్ఫాన్ మృతి ఘటన
- రాజేంద్రనగర్ ఠాణాలో పోలీసులు కొట్టడంతో మృతి చెందినట్లు బంధువుల ఆరోపణ
- సుమోటోగా స్వీకరించిన ఎన్‌హెచ్ఆర్‌సీ
- విచారణ జరిపి నివేదిక సమర్పించాలని పోలీసులకు నోటీసులు

సిటీబ్యూరో,జూన్6(నమస్తే తెలంగాణ):రాజేంద్రనగర్ ఠాణాలో అనుమానాస్పదంగా మృతి చెందిన ఆటోడ్రైవర్ ఇర్ఫాన్ మృతి చెందిన ఘటనను జాతీయ మానవ హక్కుల కమిషన్(ఎన్‌హెచ్ఆర్‌సీ) సుమోటోగా స్వీకరించింది. దీనిపై పూర్తిస్థాయి విచారణ జరిపి వారం రోజుల్లో నివేదిక సమర్పించాలంటూ పోలీసులకు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. దీంతో ఆటోడ్రైవర్ అనుమానాస్పద మృతి ఘటన మరోసారి తెరపైకి వచ్చింది. వివరాల్లోకి వెళితే...కర్ణాటకలోని మైసూర్ ప్రాంతానికి చెందిన ఇర్ఫాన్ (35) బండ్లగూడ జాగీర్‌లోని ఖలీజ్‌ఖాన్ ప్రాంతంలో నివసిస్తూ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కాగా, పొరుగింటి వివాహిత మహిళతో పరిచయం పెంచుకుని సన్నిహితంగా మెలుగుతున్నాడు. దీంతో ఇర్ఫాన్ అతడి భార్య నిషాదల మధ్య తలెత్తిన వివాదం కాస్త ఆరు కుటుంబాలకు చేరడంతో మే 13న రాత్రి నిషాద కుటుంబసభ్యులు ఇర్ఫాన్‌ను నిలదీశారు. దీంతో ఇరు కుటుంబ సభ్యుల మధ్య గొడవ జరగగా, అదేరోజు రాత్రి వారు రాజేంద్రనగర్ పోలీసులను ఆశ్రయించారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు ఇర్ఫాన్‌కు కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ఇరు వర్గాల వారు రాజీ కుదుర్చుకొని అంగీకార పత్రం రాసుకున్నారు. పోలీస్ స్టేషన్ నుంచి బయటకు వచ్చిన ఇర్ఫాన్ ఒక్కసారిగా ఠాణా ఆవరణలోనే కుప్పకూలిపోయాడు. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే బాధితుడిని చికిత్స నిమిత్తం స్థానిక ప్రైవేటు దవాఖానకు తరలించగా.. ఉస్మానియాకు తీసుకెళ్లాలని వైద్యులు సూచించారు. దీంతో బాధితుడిని ఉస్మానియాకు తరలించగా అప్పటికే అతడు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. అయితే ఇర్ఫాన్‌ను పోలీసులు కొట్టడంతోనే మృతి చెందాడని అతడి కుటుంబసభ్యులు ఆరోపించారు. ఇర్ఫాన్ పెట్టిన కేకలు పోలీస్‌స్టేషన్ బయట రోడ్డు వరకు వినిపించాయని, పోలీసుల దెబ్బలకు ఇర్ఫాన్ బయటకు పరిగెత్తుకొచ్చి రెండుసార్లు వాంతులు చేసుకున్నాడని, మృతుడి సోదరుడు ఘటన జరిగిన మరుసటిరోజు మీడియాకు వెల్లడించాడు. పోలీస్‌స్టేషన్‌లోనే కుప్పకూలినా పోలీసులు స్పందించలేదని, హస్పిటల్‌కు కూడా తీసుకెళ్లలేదని ఆరోపించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఆరోపణలపై మీడియాలో వచ్చిన కథనాలను జాతీయ మానవ హక్కుల కమిషన్ సుమోటోగా స్వీకరించింది. దీనిపై పూర్తిస్థాయి విచారణ జరిపి వారం రోజుల్లోగా నివేదిక సమర్పించాలని ఆదేశిస్తూ పోలీసులకు నోటీసులు జారీచేసింది. అయితే పోలీసులు మాత్రం తమకు ఎలాంటి నోటీసులు అందలేని చెప్పడం గమనార్హం.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

జ్యోతిష్యం

★మీ ఇంట్లో ఏవైనా సమస్యలా? వెంటనే మాతాజీని కలవండి... లేదా సంప్రదించండి... 100% మీ సమస్యలు పరిష్కరింపబడతాయి... నమ్మకంతో రండి. మా సర్వీసెస్: ప్రేమవివాదాలు, భార్యాభర్తల వివాదాలు, అత్తాకోడళ్ల గొడవలు, వ్యాపార సంబంధిత గొడవలు లేక నష్టాలు, భూవివాదాలు, కోర్టుకేసులు, శత్రువులచే నష్టపోవడం లేదా ప్రయోగం చేయబడటంవల్ల బాధపడుతున్నారా? చేతబడి ప్రభావంవల్ల మీకు నష్టం కలుగుతుందా? ఇలాంటి ఎన్నో సమస్యలకు మా వద్ద పరిష్కారం దొరుకుతుంది (శాశ్వత నిర్మూలన). 9493752059, 7396481861.
NT-325342

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-325347

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736.
NT-325345

OLD AGE HOME

★వృద్ధులు, NRI's లగ్జరీ రూమ్స్, లిఫ్ట్ @ మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్నవారికి 24/7 మెడికల్. ఉప్పల్ & చీర్యాల్ X రోడ్. మీన్స్ హోమ్స్, భో, వ. 7981467036, 9391039990, 6281125552.
NT-336499

సంపూర్ణ వృద్ధుల ఆశ్రమం

★సంపూర్ణ వృద్ధుల ఆశ్రమం: వృద్ధులకు, మంచాన ఉన్నవారికి 24 గంటలు నర్సులు, ఆయాలతో హోం & హోంనర్సింగ్. Peerzadiguda, Uppal. శర్మ: 7901456214.
NT-325272

INSURANCE

★స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో కొత్త పాలసీ కోసం ఫోన్ చేయండి లేదా ఏజెంట్‌గా చేరడానికి సంప్రదించండి. ఫోన్: 9000543747.
NT-330862

PLOT FOR SALE

★3 వేల నుండి 16 వేల వరకు గజం, HMDA & RERA అప్రూవ్డ్ & GP Plots (LRS) కలవు. వరంగల్ హైవే, విజయవాడ సాగర్ హైవేలలో ఓపెన్ ప్లాట్లు 70% లోన్ & EMI తో కలవు. ఫోన్: 8109994456.
NT-325330

★జడ్చర్ల ఐటీ & గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్ సమీపంలో హైదరాబాద్ – బెంగళూరు హైవేలో నివాస ప్లాట్లు మార్కెట్ ధర కంటే 20% తక్కువ. 11 లక్షల నుండి ప్రారంభమవుతుంది. కొన్ని ప్లాట్లు మాత్రమే మిగిలి ఉన్నాయి. కాల్ చేయండి: 9515032788.
NT-336381

HMDA PLOTS

★Foxconn Estates @ ఎలిమినేడు కొంగర కలాన్ దగ్గర Rs. 13,500/- Sq.Yd., ORR Exit No.10 బండరావిరాల, Rs. 22,000/- Sq.Yd., ఆ॥డె॥ స్పాట్ రిజి॥. ఫోన్: 8464919899.
NT-343034

LAND FOR SALE

★మన తెలంగాణ మరియు ఆంధ్ర రెండు తెలుగు రాష్ట్రాలలో ఫామ్‌ల్యాండ్ శ్రీగంధం మొక్కలతో 1/2 (అర) ఎకరం కేవలం 12.50 లక్షలు మాత్రమే. Ph: 9177619716.
NT-343067

FLAT FOR SALE

★Jodimetal Narapally Ultra Affordable 2BHK Flat 846 Sft. for 28 Lakhs only. 2 Flats Left Ready to occupy, Including Amenities. Ph: 9381207529.
NT-2155

HOUSE FOR SALE

★Medipally Maruthi Nagar: South / East Face House, Ground Floor, 4 Shutters 950 Sft. 1st Floor, 2BHK 950 Sft. for Sale. Phone No: 9849009729, 9533213927.
NT-342980

★Semi Commercial House 200 S.yds., East, 10 + years, G+1, 3000 Sft. # Suncity, Bandlaguda Jagir, 10 Mnts-Gachibowli. Price: 3 Cr. # Bank Loan. 9951710980, 7702104140.
NT-325277

WANTED TEACHER'S

One reputed HIGH SCHOOL Saroor Nagar, Hyderabad. English, Social, Physics, Biology, Hindi and Primary.
9948972297
8790638169

RENT / LEASE

★200 Sq.yds. East Face Plot with 10x10 Shed, Bathroom and Compound Wall. Rent: 12,000/- per Month. Backside of Zudio Uppal, Shanthi Nagar, Uppal. Cont: 9912630666.
NT-343072

CHANGE OF NAME

★I, CHITTIMILLA REVANTH KUMAR, S/o. Chittimilla Mohan Rao, R/o. Flat No. 202, Joshika Heights, Plot NO. 494, 495, Rd. No. 1, Phase-2, Vokshit Enclave, Gajularamaram, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, TG-500 055. But, My Name CHITIMILA REVANTH KUMAR was wrongly mentioned in my 10th Memo. But, correct Name is CHITTIMILLA REVANTH KUMAR for all future purposes.
NT-342981

★I, SURESH KUMAR KONDAPI, R/o. H.No. 16-3-573, Vasanth Nagar, KPHB Colony, Kukatpally, Medchal-Malkajgiri Dist., Hyderabad-500 085, Telangana. I have Changed My Son Name from PRANAV KUMAR KONDAPI to New Name PRANAV KONDAPI (D.O.B. 09-08-2008).
NT-336383

★I, ANUSHA BESTHA, W/o. Bestha Srinivasulu, R/o. 10-190, Ramnagar Colony, Nagarkurnool (Dist.) have Changed My Name to ANUSHA BUDIDA for all purposes.
NT-14381

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 5 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

బిల్‌సుభ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L: 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
అమీర్‌పేట్, మెహదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

కేబుల్ బ్రిడ్జి పై మంటల్లో కాలిపోతున్న కారు

కారులో చెలరేగిన మంటలు కేబుల్ బ్రిడ్జిపై ఘటన